వావ్‌లంటీర్లు

- సంక్షేమ సారథులు వీరే
- వెలకట్టలేని సేవలతో ముందుకు..

నిడదవోలు: తలుపు తట్టి పింఛను ఇవ్వడంతో అవ్వా తాతల మోములో చిరునవ్వులు నిండాయి.. అక్కచెల్లెమ్మలకు పథకాలు దరిచేరాయి.. ఇంటి ముంగిటకే సంక్షేమ వసంతం వచ్చింది.. ఇదంతా వలంటీర్ వ్యవస్థతో సాధ్యమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకు వచ్చారు. ప్రతి యాభై కుటుంబాలకు ఒక వలంటీర్ చొప్పున వారు పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. ఇంట్లో ఓ కుటుంబ సభ్యుడిగా ఉంటూ అన్నివిధాలా అండగా నిలుస్తున్నారు. వీరి సేవలను ప్రభుత్వం గుర్తించి ఏటా సేవా వజ్ర కింద రూ. 30 వేలు, సేవారత్న కింద రూ.20 వేలు, సేవా మిత్ర కింద రూ.10 వేలను అందిస్తుంది. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా


రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగికి పింఛను అందిస్తున్న వలంటీర్ వనిత

పథకాలు వర్తింపజేసేందుకు చూపుతున్న చొరవ అభినందనీయం. నిడదవోలు పట్టణంలో మొత్తం 13 సచివాలయాలు ఉండగా 218 మంది వలంటీర్లు సేవలందిస్తున్నారు. నిడదవోలు రూరల్‌లో 22 సచివాలయాలకు 306 మంది, ఉండ్రాజవరంలో 18 సచివాలయాలకు 362 మంది, పెరవలిలో 21 సచివాలయాలకు 399 మంది వలంటీర్లు పనిచేస్తున్నారు.


నిడదవోలులో మృతదేహానికి కోవిడ్ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బందికి సహకరిస్తున్న వలంటీర్ సురేష్ (ఫైల్)

అన్నీ వారై.. ధైర్యం నింపి..

కరోనా సమయంలో వలంటీర్ సేవలు మరువలేం. సొంతవారే వైరస్ బాధితుల వద్దకు వెళ్లేందుకు భయాందోళన చెందేవారు. ఆ సమయంలో బాధితులతో మాట్లాడుతూ మనోధైర్యాన్ని నింపడమే కాకుండా నిత్యావసరాలు, మందులు అందించేవారు. ఇదిలా ఉంటే ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛను సొమ్ము అందిస్తూ లబ్ధిదారుల మోములో ఆనందం నింపుతున్నారు. గత టీడీపీ హయాంలో మండుటెండల్లో కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు పడి పింఛన్లు తీసుకోవాల్సి వచ్చేది. వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టిన తరువాత ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ ప్రారంభించి చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. అనారోగ్యంతో వేరే ప్రాంతాల్లో ఉన్నవారికీ వలంటీర్లు పింఛన్లు అందిస్తూ సేవాభావం చాటుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు వివిధ ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు వలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు.

ఎంతో సంతృప్తి



పేదలకు సేవ చేయాలనే ధృడ సంకల్పంతో వలంటీర్‌గా చేరాను. ప్రతి పథకాన్ని నాకు కేటాయించిన కుటుంబాలకు అందించేందుకు కృషి చేస్తున్నాను. పేదలకు ప్రభుత్వం నుంచి ప్రయోజనాలను అందించడంతో సంతృప్తి కలుగుతోంది. పథకాలు అందుకున్న వారి కళ్లలో ఆనందం చూసి మురిసిపోతున్నాం.

–కోడి వనితరాణి, 10వ సచివాలయం, నిడదవోలు

సంతోషంగా ఉంది



సామాజిక సేవ చేయాలనే తలంపుతో వలంటీర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నా. మా ద్వారా ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు పడే ఆనందాన్ని చూసి ఎంతో సంతృప్తి కలుగుతోంది. అంకితభావంతో అర్హులకు తమ వంతుగా న్యాయం చేస్తున్నాం. సేవా భావంతో పని చేస్తున్నందుకు సంతోష పడుతున్నా.

–వై.గౌతమి, రామ్‌నగర్ సచివాలయం, నిడదవోలు

పడిగాపులు తప్పాయి



గతంలో పింఛన్ తీసుకోవడానికి నానా అవస్థలు పడేవాళ్లం. కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు పడాల్సి వచ్చేది. ఇప్పుడు జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మా కష్టాలు తీరాయి. వలంటీర్ ప్రతి నెలా ఒకటినే ఇంటికి వచ్చి పింఛను అందజేస్తుంది. మా కుటుంబానికి ఏ పథకం కావాలన్నా వచ్చి అన్నీ చెబుతోంది. వీరి సేవలు బాగున్నాయి.

–కొత్తపల్లి దమయంతి, పింఛనుదారు, నిడదవోలు

సంపూర్ణ పోషణ సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- పౌష్టికాహార కిట్ల పంపిణీ


గోపాలపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

గోపాలపురం: వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని గర్భిణీ బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గోపాలపురం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు వైఎస్సార్ సంపూర్ణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో వైఎస్సార్ సంపూర్ణ రేషన్ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. రాష్ట్ర అతిరాస కార్పొరేషన చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, సీడీపీఓ వైబీటీ సుందరి, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, నాయకులు కూసం రామమోహన్‌రెడ్డి, సాప్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, ఎస్‌కె వల్లీ, కాకులపాటి శ్రీను, ఎంపీడీఓ ఆర్ శ్రీదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

పెరవలి: వైఎస్సార్ సంపూర్ణ పోషణతో ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేస్తారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పంతం బాల సుందరి తెలిపారు. అన్నవరప్పాడులో బుధవారం వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెరవలి మండలంలో అన్ని గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సూపర్ వైజర్లు అంగన్‌వాడీలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ పౌష్టికాహారం తీసుకోవాలి

దేవరపల్లి: గర్భవతులు, బాలింతలు సంపూర్ణ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ఎంపీపీ కేవీకే దుర్గారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గోపాలపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార టేక్ హోమ్ రేషన్ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎం.విజయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, సర్పంచ్ కడిమి వీరకుమారి, ఎంపీడీఓ డీటీఆర్ కృష్ణంరాజు, తహసీల్దార్ ఎం.రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

నల్లజర్ల: ఆరోగ్య పరిరక్షణకు బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బంక జయలక్ష్మి సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అనంతపల్లిలో ఏర్పాటు చేసిన ఇంటికే పౌష్టికాహారం కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. తల్లిపాల ఆవశ్యకతను వివరించారు.

ఉండ్రాజవరం: బిడ్డకు జన్మను ఇచ్చిన వెంటనే తల్లిపాలు పట్టించడం శ్రేయస్కరమని ఉండ్రాజవరం పీహెచ్‌సీ డాక్టర్ ఆర్.ఉషారాణి అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాలకు మేలు


కొవ్వూరు పట్టణంలో పథకాలు వివరిస్తున్న హోమ్ మంత్రి తానేటి వనిత

- హోమ్ మంత్రి తానేటి వనిత
- పట్టణంలో 10వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం

కొవ్వూరు:ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం రాత్రి పట్టణంలో 10వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన నాలుగేళ్ల పాలనలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిం చిన్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని గురించి వివరించారు. స్థానిక వార్డు కౌన్సిలర్ బత్తి నాగరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైస్ చైర్‌పర్సన్లు మన్నె పద్మ, గంధ్రోతు అంజనీ దేవి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, గౌరవ అధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, వరిగేటి సుధాకర్, పత్తివాడ రామారావు, సిద్ధన వాసు, ఉప్పులూరి సూరిబాబు, పెరుమాళ్ల ఉమామహేశ్వరరావు, వలివేటి ప్రసాద్, చిట్టూరి అన్నవరం, గంగాధర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వింటూ..సంక్షేమాన్ని వివరిస్తూ..

ఉండ్రాజవరం: రాజకీయ పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేరువ చేస్తున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని కాల్దారి గ్రామంలో మూడో రోజు బుధవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు గ్రామంలో పర్యటించారు. వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల పాలనలో చేకూరిన లబ్ధిని తెలియజేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అందరం అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారు సిద్ధార్థరాజు, వైస్ ఎంపీపీ చెట్టే నవీన్, సొసైటీ అధ్యక్షుడు అబ్బిన రాంబాబు, బోందల మహాలక్ష్ముడు, గుణ్ణం రవికుమార్, రేలంగి నాగేశ్వరరావు, మద్దిపాటి రామ సుబ్బారావు, చిప్పళ్ల యువరాజు, చెట్టే సర్వేశ్వరరావు, బూరుగుపల్లి శ్రీనివాసు, కట్టా గోపాలకృష్ణ, గ్రామ వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.


కాల్దారిలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పట్టణాభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధి పనులు

రూ.65.30 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నిడదవోలు: పట్టణాభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్‌చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలో బుధవారం రూ.65.30 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గంగులు వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, కౌన్సిలర్లు గుర్రం శాంతిశ్రీ, ఎస్‌కే వజీరుద్దీన్, కిమిదెట్టి సత్యనారాయణ, కొత్తపల్లి సుప్రియ, ఎండీ షకీరాబేగం, గోపిరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ డీఈ ఎ.మాదవీ, ఏఈ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు

పేదలకు కార్పొరేట్ వైద్య సేవలందిచడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలో 14వ వార్డులో బుధవారం లబ్ధిదారులకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బిర్రె పార్వతి, గోపిరెడ్డి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ లాల్, అడపా ఏడుకొండలు, బిర్రె రామకృష్ణ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.


చర్చిపేటలో డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ

నిడదవోలు రైల్వే జంక్షన్ ఎంపికపై హర్షం

నిడదవోలు: అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్ల అభివృద్ధికి ఏజెన్సీ ముఖద్వారంగా ఉన్న నిడదవోలు రైల్వే జంక్షన్ ఎంపిక కావడంపై వివిధ ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నిడదవోలు రైల్వేస్టేషన్ అభివృద్ధికి రైల్వే అధికారులు, ప్రజలు భాగస్వాములుగా ఉండి సూచనలు ఇవ్వాలని కోరడంతో పట్టణంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ హాల్లో బుధవారం పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 'రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రిటైర్డ్ రైల్వేగార్డ్ నూతులపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో వివిధ సంఘ నాయకులు మాట్లాడుతూ స్టేషన్ అభివృద్ధి, ప్రయాణికుల భద్రత సౌకర్యాలు, సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లహాల్ట్, స్టేషన్ ముఖద్వారం ఎలివేషన్ నమూనాలు, ప్రయాణికుల సమస్యలు తదితర వాటిపై సూచనలు సలహాలు, అభిప్రాయాలు వ్యక్తం చేశారు. జన్మభూమి, పలక్‌నామా గరీబ్‌రథ్, గౌహతి ఎక్స్‌ప్రెస్‌లకు హాల్ట్ కల్పించాలని సమావేశంలో పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజల సంక్షేమ సంఘ అధ్యక్షుడు జువ్వల రాంబాబు, మాజీ చీఫ్ టికెట్ కలెక్టర్ బి.నరసింహ మూర్తి, వినియోగ దారుల పరిరక్షణ సమితి మండల కార్యదర్శి నిప్పులేటి వెంకటరమణ, కుందుల ప్రభాకర్, వెంకట నారాయణ, చెట్టే రామకృష్ణ, పోలిరెడ్డి వెంకట రత్నం, గెద్దం రవీంద్రబాబు, కట్టుంగ అచ్చియ్య, గారపాటి ప్రసన్న కృష్ణ, ఎల్లే పండు, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జువ్వల రాంబాబు

పరిమితికి మించి పొగాకు ఉత్పత్తి చేయరాదు

గోపాలపురం: పొగాకు బోర్డు సూచించిన మేరకు మాత్రమే రైతులు పొగాకు ఉత్పత్తి చేయాలని, పంట నియంత్రణ పాటించాలని రాజమహేంద్రవరం పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య అన్నారు. గోపాలపురం పొగాకు వేలం కేంద్రం వద్ద బుదవారం బోర్డు పరిధిలోని రైతులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎం ఆదిశేషయ్య మాట్లాడుతూ రైతులు అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా పంట నియంత్రణ పాటిస్తూ నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేయాలని కోరారు. ఒకొక్క బ్యారన్‌కు 3500 కేజీల పొగాకు ఉత్పత్తికి మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా పంట నియంత్రణ పాటిస్తూ నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేయాలని కోరారు. వేలం నిర్వాహణాధికారి అమూల్ డి.శ్యామ్, ఎస్‌జీఓ టి.హేమశ్మిత, రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఎం ఆదిశేషయ్య

కలుపు మందు వల్లే నష్టం

తాళ్లపూడి: కలుపు మందు వల్లే వరి చేలు ఎండిపోయాయని, తమ పంటలు దెబ్బతిన్నయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని మలకపల్లి, పెద్దేవం గ్రామాల రైతులు బుధవారం స్థానిక సొసైటీ వద్ద ఆందోళనకు దిగారు. మలకపల్లి సొసైటీ ద్వారా 20 మంది నోవిక్సిడ్ అనే కలుపు మందును కొనుగోలు చేసి చేలకు కొట్టగా సుమారు 170 ఎకరాల్లో పంట ఎండిపోయిందని రైతులు గాజుల శ్రీనివాస్, చెరుకూరి మోహనరావు తదితరులు ఆరోపించారు. కంపెనీ ప్రతినిధులు దీనిపై సరైన సమాధానం చెప్పడం లేదని వ్యవసాయ అధికారి జి.రుచితకు ఫిర్యాదు చేశామన్నారు. ఆమె మకపల్లి సొసైటీ వద్ద రైతులతో మాట్లాడి, వరి చేలను పరిశీలించారు. అనంతరం కంపెనీ ప్రతినిధులు గ్రామానికి వచ్చి పంటలను పరిశీలించారు. తర్వాత సొసైటీ వద్ద వచ్చిన వారిని రైతులు నిర్బంధించారు. పంట చేలు వారం పది రోజుల్లో రికవరీ అవుతాయని, ఆ బాధ్యత తామే తీసుకుంటామని రైతులకు కంపెనీ ప్రతినిధులు హామీ ఇచ్చారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఏవో రుచిత తెలిపారు. రైతులు మద్దిపాటి లక్ష్మణరావు, ఆకుల నాగేశ్వరరావు, మంగారావు, ఇతర రైతులు ఉన్నారు.


మలకపల్లి సొసైటీ వద్ద కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న రైతులు

కార్డుదారులకు పోర్ట్‌ఫైడ్ బియ్యం పంపిణీ

చాగల్లు: పోషకాహార లోపాలను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుంచి ప్రజా పంపిణీ ద్వారా రేషన్ కార్డులకు పోర్ట్‌ఫైడ్ బియ్యం పంపిణీ చేస్తోందని ఆహార సంఘం రాష్ట్ర సభ్యులు జక్కంపూడి కిరణ్ పేర్కొన్నారు. ఊనగట్లలోని ఎంఎల్‌ఎస్ స్టాక్‌పాయింట్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ పేదలకు చౌకదారుల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు సక్రమంగా సరఫరా జరుగుతుందో లేదో తనిఖీ చేస్తున్నామన్నారు. ఊనగట్ల ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి 1950 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని చాగల్లు, నిడదవోలు, కొవ్వూరు, ఉండ్రాజవరం, పెరవలి మండలాలకు సరఫరా అవుతున్నాయని తెలిపారు. కొవ్వూరు మండలం కుమారదేవం గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. రేషన్‌డీలర్లు, హమాలీలతో మాట్లాడారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి కె.విజయభాస్కర్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తాడిమళ్ల సొసైటీ త్రీమెన్ కమిటీ చైర్‌పర్సన్‌గా రాంబాబు


చింతల సీతారామయ్య (రాంబాబు)

నిడదవోలు రూరల్: తాడిమళ్ల శ్రీరాజగోపాలస్వామి సొసైటీ త్రీమెన్ కమిటీ చైర్‌పర్సన్‌గా చింతల సీతారామయ్య (రాంబాబు), పర్సన్లుగా మానుకొండ వెంకటరమణ, కాగిత లక్ష్మయ్యలను నియమిస్తూ సహకార ఉన్నతాధికారులు జారిచేసినట్టు సొసైటీ కార్యదర్శి మల్లిమొగ్గల సత్యనారాయణ బుధవారం తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని రాంబాబు చెప్పారు. తనకు సొసైటీ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. రాంబాబును ఎంపీపీ భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు, రైతులు అభినందించారు.

పింగళి వెంకయ్యకు నివాళి


పింగళి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

తాళ్లపూడి: రాగోలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం భారత జాతీయ జెండా రూప శిల్పి పింగళి వెంకయ్య జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.దుర్గారావు విద్యార్థులకు పింగళి జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెరవలి: దేశానికి జాతీయ మువ్వన్నెల జెండా రూపకర్త ప్రముఖ స్వాతంత్ర యోధులు పింగళి వెంకయ్య 147 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పెరవలి మండలం అజ్జరం పాఠశాలలోను, ముక్కామల శాఖా గ్రంథాలయంలోను ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గ్రంథాలయ పాలకులు ఎం.వెంకటేశ్వర్లు, కాశీవిశ్వనాథం, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నిడదవోలు రూరల్: గోపవరం ఎంపీటీసీ సభ్యురాలు కర్రి సుజాత తల్లి వడ్డి హైమావతి ఇటీవల మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యలను ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు బుధవారం పరామర్శించారు. హైమావతి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హైమావతి భర్త వడ్డి చినవెంకట్రావు(తాత) గోపవరం సర్పంచ్‌గా 27 ఏళ్లు ఏకధాటిగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, సొసైటీ అధ్యక్షుడు సుంకవల్లి శ్రీహరి, రాష్ట్ర నాయకులు ముళ్లపూడి శ్రీనివాస్‌కుమార్ చౌదరి, నాయకులు తోలేటి శ్రీనివాస్, తాతపూడి నాగేశ్వరరావు, వడ్డి రాజు, దొడ్ల మురళీ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు పునరుద్ధరించాలి

నిడదవోలు రూలర్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు వెంటనే పునరుద్దరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గ్రీష్మకుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని శెట్టిపేటలో భవన నిర్మాణ కార్మికుల సమావేశాన్ని యూనియన్ అధ్యక్షుడు ఖండవల్లి వెంకట్రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీష్మకుమార్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని విమర్శించారు. యూనియన్ నాయకులు ఖండవల్లి దుర్గారావు, పాటంశెట్టి రాజేష్, దిడ్ల నరేష్, విజయ్, రాజారావు, జడ్డు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

లోకోస్ యాప్‌పై శిక్షణ

ఉండ్రాజవరం: డ్వాక్రా సంఘాల సభ్యులు, సంఘాల వివరాలు యాప్‌లో నమోదు చేసేందుకు కృషి చేయాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై.జనార్దనరావు తెలిపారు. నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ రూపొందించిన లోకోస్ యాప్‌పై ఉండ్రాజవరం మహిళా సమైఖ్య భవనంలో బుధవారం డ్వాక్రా గ్రామ సంఘ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎంలు రత్నంకుమార్, జయంతిరాజు, వీవో ఏ.నాగు, సీసీ ఉదయ కుమార్, వీవోఏలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు

దేవరపల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిర్లక్ష్యం వహించవద్దని సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.సందీప్ గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచించారు. గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల మండలాలకు చెందిన గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో బుధవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందీప్ మాట్లాడుతూ విద్యకు సంబంధించి 16 రకాల పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, సచివాలయం పరిధిలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగులకు అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా 47 మంది వెల్ఫేర్ అసిస్టెంట్లకు వార్షిక ఇంక్రిమెంట్లు అందజేశారు. ఏఎస్‌డబ్ల్యూఓ ఆర్‌వీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీడీఓ డీటీఆర్ కృష్ణంరాజు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్లి.. పింఛన్ అందజేసి..


ఆసుపత్రికి వెళ్లి త్రిమూర్తులుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్

నిడదవోలు రూరల్: అనారోగ్యంతో బాధపడుతూ రాజానగరంలోని జీఎస్‌ఎల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాడిమళ్లకు చెందిన కానుబోయిన త్రిమూర్తులుకు వలంటీర్ తోడుగంజి కన్నబాబు బుధవారం పింఛను అందించారు. తాడిమళ్ల నుంచి జీఎస్‌ఎల్ ఆసుపత్రికి వెళ్లి పింఛను అందించారు. వలంటీర్‌ను గ్రామ సర్పంచ్ బయ్యే రాధారాణి, పంచాయతీ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, స్థానిక నాయకులు అభినందించారు.

లయన్స్ క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారం


దూబచర్ల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

నల్లజర్ల: దూబచర్ల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం బుధవారం గ్రామంలోని సంఘమిత్ర స్కూల్‌లో జరిగింది. క్లబ్ అధ్యక్షుడిగా కెల్లా వాసు, కార్యదర్శిగా కాళ్ళ మురళీకృష్ణ, కోశాధికారిగా నెక్కంటి వెంకటేష్, బోర్డు సభ్యులతో లయన్స్ జిల్లా గవర్నర్ గట్టెం మాణిక్యాలరావు, మాజీ గవర్నర్ కేవీ కిశోర్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వృద్ధులకు 25 కిలోల బియ్యం, చీరలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జిల్లా సర్వీసు కోఆర్డినేటర్ అవినాష్‌రాజు, రీజనల్ చైర్ పర్సన్ వర ప్రసాద్, తాతిన సత్యనారాయణ, కూచిపూడి ఉదయభాస్కరావు, బూరుగుపల్లి ఆంజనేయులు, యోగారాజారావు, మద్దుకూరి రామకృష్ణ, ఆచంటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా ఓటర్ల సర్వే

నల్లజర్ల: మండలంలో సమగ్ర ఓటర్ల సర్వే కార్యక్రమం చురుగ్గా జరుగుతున్నట్టు తహసీల్దార్ కె.కిశోర్‌కుమార్ వెల్లడించారు. వివిధ రాజకీయ పక్షాల నేతలతో బుధవారం సాయంత్రం ఆయన సమావేశమయ్యారు. 66 పోలింగ్ బూత్‌లకు సంబంధించి బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నట్టు చెప్పారు. ఓటర్ల జాబితా సర్వే పక్కాగా జరుగుతోందన్నారు. ఇప్పటివరకూ 2,500 మంది ఓటర్లను సర్వే చేసినట్టు తెలిపారు. ఈ సర్వే ఆగస్టు 21వ తేదీ వరకూ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎరువు అధికమైతే అనర్థమే..

నల్లజర్ల: ఎరువు అధికంగా వినియోగించడం వల్ల పంటకు నష్టం కలుగుతుందని అనర్థమే మండల వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ తెలిపారు. బుధవారం అనంతపల్లిలో రెండో వారం పొలంబడి నిర్వహించారు. రైతులకు సాగులో మెళకువలను వివరించారు. వ్యవసాయ సహాయకులు జాన్‌పాల్, రైతులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

కొవ్వూరు: పట్టణంలో రెండో వార్డుకి చెందిన ఆకుల ఏడు కొండలు అనే వ్యక్తి జూలై 27వ తేదీ నుంచి కనిపించడం లేదని అతని కుమారుడు సాయికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ బాబూరావు తెలిపారు. సెల్‌ఫోన్ ఇంట్లో పెట్టి వెళ్లిపోయారని, గతంలో వెళ్లి నాలుగు రోజులకి తిరిగి వచ్చినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. పలు చోట్ల వెతికినప్పటికీ ఆచూకీ దొరకక పోవడంతో బుధవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్రజలకు రక్షణ కల్పించాలి

ఉండ్రాజవరం: మణిపూర్ రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కల్పించాలని గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు షారోన్‌రాజు కోరారు. మండల గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఉండ్రాజవరం గ్రామంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించి, డిప్యూటి తహసీల్దార్ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నిడదవోలు అధ్యక్షుడు నవీన్, ఇజ్రాయిల్, మండల వైస్ ప్రసిడెంట్ టి.అబ్బులు, సెక్రటరీ జె.యోనాబాబు, జాయింట్ సెక్రటరీ ఎం.సుధాకర్, ట్రెజరర్ ఆర్‌జే సాల్మన్, బి.దేవసహాయం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.